




# నేడు జిల్లాలో మంత్రి జి.వివేక్ వెంకటస్వామి పర్యటన

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 10 ప్రజా జ్యోతి** నేడు రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన,గనుల శాఖల మంత్రి డాక్టర్ జి.వెంకట్ స్వామి నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం హైదరాబాద్ అజీజ్ నగర్ మంత్రి నివాసం నుండి ఉదయం 9:00 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 11:00 గంటలకు అచ్చంపేట చేరుకుంటారని మంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

# పూడూరులో బొమ్మ బొరుసు అట

**ౖరెండు ట్రాక్టర్లకు భారీ టూవీలర్ వాహనాలు పట్టివేత**

**ౖజూదం వెనుక ప్రజాప్రతినిధి పాత్ర ఉండటంతో లోలోపల గప్ చీప్**




**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 10:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పూడూర్ గ్రామంలో పూర్తి సమాచారంతో ఆదివారం గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ వారి బృందంచే బొమ్మ బొరుసు ఆడుతున్న జూదరులను పట్టుకున్న పోలీసులు భారీ సంఖ్యలో టువీలర్ వాహనాలు స్వాధీనం రెండు ట్రాక్టర్లలో పోలీసు స్టేషన్ కు తరలింపు, జూదంలో సర్వం కోల్పోతున్న అమాయకులు,జూదం నిర్వహించే వ్యక్తుల్లో ప్రజాప్రతినిధి నడిపిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సింగల్ విండో డైరెక్టర్ - మట్ట వెంకటయ్య గౌడ్**



**వెల్దండ (ప్రజా జ్యోతి) ఆగస్టు 10:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన సడమోని రాజు అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం ఇచ్చారు. తదనంతరం పూలమాలతో నివాళు లర్పించారు. అంతేకాకుండా వారి సోదరుడు,సడమోని గోపాల్ కి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో:,రషీద్, అన్యపు వెంకటయ్య, కృష్ణ ముదిరాజ్,గుద్దటి కిష్టాలు, పుట్ట యాదయ్య, అమీద్, రేవల్లి రాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే ప్రథమ కర్తవ్యం

**-ఏరియా ఆసుపత్రిలో మెగా సర్జికల్ క్యాంప్**

**-ఎమ్మెల్యే డాక్టర్.చిక్కుడు వంశీకృష్ణ**




**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 10 ప్రజా జ్యోతి** నల్లమల పేద ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించడమే నా ప్రథమ కర్తవ్యమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ అన్నారు.ఆదివారం మూడో విడత మెగా సర్జికల్ క్యాంప్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ పేర్లు నమోదు చేసుకున్న వారికి విడతలవారీగా సర్జరీలు చేయడం జరుగుతుందని అచ్చంపేట ఏరియా ఆసుపత్రి లో అన్ని రకాల వసతులు సమకూర్చి సేవలందిస్తామన్నారు.గత రెండు విడతల్లో ప్రభుత్వ పరంగా మెడికల్ సర్జికల్ క్యాంపులను విజయవంతంగా ఏర్పాటు చేసి ఎంతోమంది రోగులను శాశ్వత చికిత్సలు చేయడం జరిగింది సోమవారం మూడో విడత మెగా సర్జికల్ క్యాంపును ప్రారంభించామని,ఈ క్యాంపుకు 570 మందికి పైగా పేర్లు నమోదు చేసుకున్నరని,అచ్చంపేట నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలు పేద,మధ్యతరగతి,ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం,ఆపరేషన్ చేసుకోలేని వారికి అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో మెగా సర్జికల్ క్యాంపులో ఉచితంగా శాస్త్ర చికిత్సలు చేసి మందులు అందజేయడం జరుగుతుందని అన్నారు.అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు కల్పిస్తామని ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,హాస్పిటల్ కావలసిన క్యాడర్ స్ట్రెంగ్త్,బ్లడ్ బ్యాంక్,సెంట్రల్ ఆక్సిజన్, పారామెడికల్ సిబ్బంది డాక్టర్లను సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి డిఎంహెచ్ ఓ రవికుమార్,హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ ప్రభు, డిప్యూటీ డిఎంహెచ్ఓ తారా సింగ్,ఆర్ఎంఓ ప్రదీప్ రాజ్,మహేష్,పగడాల శ్రీనివాస్,బిక్కు లాల్,మహిళా వైద్యులు,థియేటర్ అసిస్టెంట్లు, స్టాఫ్ నర్స్ పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి కనుసైగల్లోనే పాలన వ్యవస్థ నడుస్తుంది

**డిజిటల్ ఓటర్ లిస్టు ఎందుకు ఇవ్వడం లేదు**

**డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 10:** బీజేపీ కనుసైగల్లోనే దేశంలోని స్వతంత్ర వ్యవస్థ నడుస్తుందని డీసీసీ అధ్యక్షుడు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బెంగుళూర్ సెంట్రల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్ని ఎగ్జిట్ పోల్స్ చెప్పాయని తెలిపారు. ఈ పార్లమెంట్ పరిధిలోని ఒక మహాదేవ్ పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఓట్ల దొంగతనాన్ని ఆధారాలతో రాహుల్ గాంధీ బయటపెట్టినట్లు తెలిపారు. అనియోజకవర్గంలో 100250 ఓట్లను చోరీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.డుప్లికేట్ ఓటర్లు ఫేక్ అడ్రస్ తోపాటు పెద్ద ఎత్తున పామ్-6ను దుర్వినియోగం జరిగిన విషయాన్ని రాహుల్ గాంధీ ప్రజంటేషన్ మీడియా ముందు పెట్టారని దీనిపై సమాధానం చెప్పాల్సిన ఎలక్షన్ కమిషన్ డిక్లరేషన్ ఇవ్వాలని కోరడం సరికాదన్నారు.డిజిటల్ ఓటర్ లిస్టు సీసీ పుటేజ్ లు ఇవ్వాలని రాహుల్ గాంధీ కోరుతున్నా ఎలక్షన్ కమిషన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఓట్ల దొంగతనం ఫేక్ ఓట్లతోనే మూడోసారి బీజేపీ. అధికారంలోకి వచ్చిందని అన్నారు. మహారాష్ట్రలో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమికి మెజార్టీ సీట్లు వచ్చాయని కాని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బీజేపీ పార్టీ ఐదు నెలల్లో కోటి మంది కొత్త ఓటర్లను చేర్పించారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. జనాభా కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నారని అప్పట్లో పెద్ద ఎత్తున చర్చ జరిగిందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును దొంగతనానికి పాల్పడం దుర్మార్గమని అన్నారు. అంతకుముందు ప్రాజెక్టర్ రాహుల్ గాంధీ ప్రజంటేషన్ ను నాయకులు అందరూ తిలకించారు. ఈ కార్యక్రమంలో టీజీఎంఎప్సి చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత.మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్. నాయకులు వినోద్ కుమార్. ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నేత ఎన్ పి వెంకటేష్. జహీర్ అఖ్తర్ సిరాజ్ ఖాద్రీ. సీజే బెనహర్. సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్ ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం తిరుమల గిరిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను ఆదివారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. మధ్యాహ్నం విద్యార్థినిల కోసం వండిన ఆహారంను పరిశీలించారు. రోజు వారి మెనూ గురించి వాకబు చేశారు. ఆదివారం బగారా రైస్, చికెన్ పెడుతున్నట్లు సిబ్బంది తెలిపారు. వంట గదిని పరిశీలించి, వంట గది పరిశుభ్రంగా లేకపోవడం గమనించి శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. భోజనం చేయడానికి వచ్చిన విద్యార్థినులతో మాట్లాడారు."మౌలిక వసతులు, ఆహారం ఎలా ఉంది? రుచికరంగానే ఉందా? లేదా రోజు మెనూ ప్రకారమే ఆహారం అందిస్తున్నారా? ఎలా చదువుతున్నారు? డిగ్రీ తర్వాత ఏం చేద్దామని అనుకుంటున్నారు అని విద్యార్థినులను అడిగి వారి



ఆలోచనలు తెలుసుకున్నారు. విద్యార్థులందరూ 18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్ గా నమోదు చేసుకోవాలని సూచించారు.

# రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వానివే..

నేను ఒక్కదానినే ఎంపీ అయితే లాభం లేదు.... మీరందరూ వివిధ పదవుల్లో కూర్చోవాలి. ...

స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం సీట్లను మహిళలకు కేటాయిస్తాం

మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ

**జడ్చర్ల, ఆగస్టు 10, ప్రజా జ్యోతి**బీ రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న పథకాలన్నీ కేంద్రాన్నివేనని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్చర్లలోని అన్ని స్థానాల్లో భాజపా పార్టీ జయకేతనం ఎగరవేసేందుకు ప్రతి కార్యకర్త ఓ యుద్ధ సైనికుడిలా ముందుండి పోరాడాలని మహబూబ్నగర్ ఎంపీడీకే అరుణ అన్నారు. ఆదివారం జడ్చర్ల పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ... ఏక్షణంలోనైనా స్థానిక సంస్థల నోటిఫికేషన్లు రానున్నాయని అందుకు గ్రామాల్లోని ప్రతి కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి, ఎన్నికల్లో నిలబడిన నాయకునికి సహకరించి గెలిచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలోని కార్యకర్తలందరూ అసంతృప్తిగా ఉన్నారని వారందరినీ మీరు నేటి నుండే కలిసి అవసరమైతే మన పార్టీలో చేర్చుకునేందుకు చర్యలు తీసుకుందామని అన్నారు. ప్రస్తుతం ప్రతి పేదవాడికి అందుతున్న పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వ పథకాలేనని వాటన్నిటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గతంలో కంటే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన వచ్చిందని దీంతో రానున్న ఎన్నికల్లో ఈ పథకాలే మనని కుర్చీలో కూర్చున్న బెడతాయని అన్నారు. వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, కౌన్సిలర్లు ఇలా ప్రతి పదవిలో మీరు ఉంటేనే రేపు రానున్న శాసనసభ ఎన్నికల్లో మన



సత్తా చాటుతామని, నేనొక్కదానినే ఎంపీ అయితే లాభమేంటని మీరందరూ పదవిలో ఉంటేనే ప్రతి ఒక్కరికి న్యాయం చేయగలుగుతామని అన్నారు. భాజాపా పార్టీ తరపున 50 శాతం సీట్లను మహిళలకు కేటాయించి పదవులను అధిరోహించేలా చర్యలు తీసుకోనున్నమని ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కార్యక్రమ నిర్వహణ అధ్యక్షుడు - జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాజేశ్వర్, జాతీయ కౌన్సిల్ మెంబర్ పద్మజా రెడ్డి, జనార్దన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్, ఎన్పి బాలకృష్ణ, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, సాహితీ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, టౌన్ అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్, నరేష్ నాయక్, వై రామకృష్ణ, మల్లెబోయినపల్లి చీకూరి శేఖర్, గోపాల్ నాయక్, ఆనంద్, రాజేందర్ గౌడ్, లక్ష్మీనారాయణ, రమేష్ జి, వెంకట్, శ్రీనాథ్, జితేందర్ రెడ్డి, ముచ్చర్ల కృష్ణయ్య, అశోక్ గుప్తా, నరేందర్, లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేత

**అచ్చంపేట ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి)** 45వ నులు పూర్ణిమ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అచ్చంపేట భక్త మార్కండేయ ఆలయం లో పద్మశాలి కమిటీ హాల్ లో 24 - 25 సంవత్సరానికి పద్మశాలి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్లో 986 మార్కులు సాధించిన వనం కౌశిక్ 963 మార్కులు సాధించిన గంజి శ్రీ హర్షిత ప్రసన్న ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు. అదేవిధంగా పదవ తరగతిలో ఎల్లికంటి కీర్తన 569 మార్కులతో ఏలే జస్వంత్ 563 మార్కులతో ప్రథమ ద్వితీయ బహుమతులు అందుకున్నారు. నీట్లో తెలంగాణ 97 పర్సంటేజీలతో ఎంజీబీఎస్ సీట్ సాధించిన మాకం అరుణ్ తేజాని మెమెంటో తో పాటు సత్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి నాయకులు మాట్లాడుతూ 45వ నూలు పూర్ణిమ ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి కృషి చేసిన కోలాట మాస్టర్ కర్నాటి నవీన్, దాస పత్రి శకుంతల



ఇరువురిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు పులిజాల శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి కోటా కిషోర్, బోడా రవీందర్ ,మేకల సత్యనారాయణ, గంజి సుధాకర్ గుర్రం మల్లికార్జున్ ఎల్లికంటి కృష్ణయ్య పులిజాల రమేష్ వనం పర్వతాలు తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

సింగల్ విండో డైరెక్టర్ - మట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ (ప్రజా జ్యోతి) ఆగస్టు 10:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన సదమోని రాజు అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం ఇచ్చారు. తదనంతరం పూలమాలతో నివాళు లర్పించారు. అంతేకాకుండా వారి సోదరుడు,సదమోని గోపాల్ కి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో:,రషీద్, అన్నపు వెంకటయ్య, కృష్ణ ముదిరాజ్,గుద్దటి కిష్టాలు, పుట్ట యాదయ్య, అమీద్, రేవల్లి రాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కనుసైగల్లోనే పాలన వ్యవస్థ నడుస్తుంది

డిజిటల్ ఓటర్ లిస్ట్ ఎందుకు ఇవ్వడం లేదు

డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 10:** బీజేపీ కనుసైగల్లోనే దేశంలోని స్వతంత్ర వ్యవస్థ నడుస్తుందని డీసీసీ అధ్యక్షుడు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బెంగుళూర్ సెంట్రల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్ని ఎగ్జిట్ పోల్స్ చెప్పాయని తెలిపారు. ఈ పార్లమెంట్ పరిధిలోని ఒక మహాదేవ్ పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఓట్ల దొంగతనాన్ని ఆధారాలతో రాహుల్ గాంధీ బయటపెట్టినట్లు తెలిపారు.అనియోజకవర్గంలో 100250 ఓట్లను చోరీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.డుప్లికేట్ ఓటర్లు ఫేక్ అడ్రస్ తోపాటు పెద్ద ఎత్తున ఫామ్-6ను దుర్వినియోగం జరిగిన విషయాన్ని రాహుల్ గాంధీ ప్రజంటేషన్ మీడియా ముందు పెట్టారని దీనిపై సమాధానం చెప్పాల్సిన ఎలక్షన్ కమిషన్ డిక్లరేషన్ ఇవ్వాలని కోరడం సరికాదన్నారు.డిజిటల్ ఓటర్ లిస్టు సీసీ పుటేజ్ లు ఇవ్వాలని రాహుల్ గాంధీ కోరుతున్నా ఎలక్షన్ కమిషన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఓట్ల దొంగతనం ఫేక్ ఓట్లతోనే మూడోసారి బీజేపీ. అధికారంలోకి వచ్చిందని అన్నారు. మహారాష్ట్రలో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమికి మెజార్టీ సీట్లు వచ్చాయని కాని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బీజేపీ పార్టీ ఐదు నెలల్లో కోటి మంది కొత్త ఓటర్లను చేర్పించారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. జనాభా కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నారని అప్పట్లో పెద్ద ఎత్తున చర్చ జరిగిందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును దొంగతనానికి పాల్పడం దుర్మార్గమని అన్నారు. అంతకుముందు ప్రొజెక్టర్ రాహుల్ గాంధీ ప్రజంటేషన్ ను నాయకులు అందరూ తిలకించారు. ఈ కార్యక్రమంలో టీజీఎంఎప్సి చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత.మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్. నాయకులు వినోద్ కుమార్. ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నేత ఎన్ పి వెంకటేష్. జహీర్ అఖ్తర్ సిరాజ్ ఖాద్రీ. సీజే బెనహర్. సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# అనగారిన వర్గాల్లో ఆత్మగౌరవం నింపేదే స్వేరోస్

**సీనియర్ స్వేరోస్ నాయకులు దుబ్బ నాగేష్**

**కల్వకుర్తి, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** అనగారిన వర్గాల్లో ఆత్మ గౌరవం నింపి అక్షరం, ఆర్థికం, ఆరోగ్యం , ఆత్మగౌరవం లక్ష్యసాధన ధ్యేయంగా స్వేరోస్ నాయకత్వం ముందుకు సాగుతుందని సీనియర్స్ స్వేరో నాయకులు దుబ్బ నాగేశ్ పేర్కొన్నారు. ఆదివారం చారకొండ మండల కేంద్రంలో స్వేరోస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అచ్చంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డపాకుల శివశంకర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ స్వేరోస్ నాయకులు దుబ్బ నాగేష్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో స్వేరోస్ నాయకత్వాన్ని బలోపేతం చేస్తామని ఉన్నారు,సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ చేపట్టిన జ్ఞాన సమాజ నిర్మాణంమే లక్ష్యంగా స్వేరోస్ నాయకులు పనిచేయాలని ఆయన సూచించారు,త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి బూట్ క్యాంపును విజయవంతం చేసేందుకు స్వేరోస్ నాయకులు సమయత్వం కావాలని ఆయన పిలుపునిచ్చారు, అక్షరం ఆరోగ్యం



ఆర్థికం ఆత్మగౌరవం లక్ష్యంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరంతరం పనిచేస్తున్నారని, ఆయన అడుగుజాడల్లో స్వేరోస్ నడవాలని సూచించారు. చారగొండ స్వేరోస్ మండల అధ్యక్షుడిగా పసుల పాపయ్య చారగొండ మండల స్వేరోస్ అధ్యక్షుడిగా పసుల పాపయ్య, ఉపాధ్యక్షులుగా , ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి టౌన్ ఉపాధ్యక్షులు బల్మూరు మల్లేష్, అర్జున్ రాంబాబు రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని

**జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశానుసారం**

**వన్ టౌన్ పోలీస్ లు ముందస్తు భద్రతతో తనిఖీల నిర్వహణ కార్యక్రమం**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 10:** జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం వినాయక చవితి సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతలో భాగంగా ప్రత్యేక తనిఖీలు క్లాక్ టవర్ పుట్నాల బట్టి రామ్ మందిర్ పాన్ చౌరస్తా తూర్పు కమాన్ ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో గల హొటళ్లు టీ స్టాళ్లు పాన్ షాపులలో స్పెషల్ పార్టీ బృందాలు డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఇన్స్పెక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ప్రజలు భద్రతా నియమాలను పాటించి శాంతి భద్రతలకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య



దినోత్సవం రోజు బైకులపై పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ ర్యాలీ నిర్వహిస్తే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకున్న బడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సీనయ్య. రషీద్ పోలీస్ వారి సిబ్బంది. స్పెషల్ పార్టీ సిబ్బంది రుద్ర డాగ్ తదితరులు పాల్గొన్నారు.

# తోడు సినిమాలో అక్క- తమ్ముళ్ల అనుబంధాన్ని చక్కగా చూపించారు...

**చిత్రాన్ని వీక్షించిన మాజీ ఎమ్మెల్యేలు.. సి. లక్ష్మారెడ్డి, ఎర్ర శేఖర్**

**జడ్చర్ల యువకుడు, 19 సంవత్సరాలకే యువ డైరెక్టర్ గా రాణించడం ఎంతో శుభ పరిణామం**

**పిల్లల ఆలోచన ధోరణికి తల్లిదండ్రులు సహకరించాలి**



**జడ్చర్ల, ఆగస్టు 10, ప్రజా జ్యోతి** బీ తమ జడ్చర్ల పట్టణ ప్రాంతానికి చెందిన యువకుడు 19 సంవత్సరాలకే యువ డైరెక్టర్గా రాణించడం ఎంతో శుభ పరిణామమని రాష్ట్ర మాజీమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. ఆదివారం ఉదయం జడ్చర్ల పట్టణంలోని రాఘవేంద్ర థియేటర్లో రిలీజ్ అయిన తోడు సినిమాను మాజీ ఎమ్మెల్యేలు ఇద్దరు కూర్చుని వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి పిల్లల ఆలోచన ధోరణికి అనుగుణంగానే తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. తోడు అక్క – తమ్ముళ్ల అనుబంధాలు, నేటి సమాజంలో పిల్లల చుట్టూ జరిగే కుతంత్రపు సన్నివేశాలను కళ్లకు కట్టినట్టు చూపించడంలో దర్శకుడు సఫలమయ్యాడని అన్నారు. కార్యక్రమంలో సినిమా డైరెక్టర్ ఈశ్వర్ గిరమోని, మ్యూజిక్ డైరెక్టర్ జగన్నాథం, హీరో సాయిరాం, హీరోయిన్లు నికిత రెడ్డి, అమూల్య, బాబి, విష్ణు, వర్షిత, జనార్దన్, కృత్తిక, ఐత్ర మౌని కృతిక, సన్నీ, రోహిత్, కెమెరామెన్ ఆర్ ఎన్ ఆర్, ఎడిటర్ వంశీ పుల్లూరి, పాలమూరు చిత్రాల నిర్వాహకులు దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యంలో యాదవ రెజిమెంటు ఏర్పాటు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ నరసయ్య యాదవ్**

**తెలంగాణలో ప్రవేశించిన రేసింగ్ లా కలశ యాత్ర..**



**నారాయణపేట నియోజక వర్గం ప్రతినిధి ఆగస్టు 10 ప్రజా జ్యోతి:** భారత సైన్యంలో యాదవ రెజిమెంటల్ ఏర్పాటు చేయాలని అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ నరసయ్య యాదవ్ భారత ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నాడు నారాయణపేట అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన రేజింగ్ లా కలశ యాత్ర సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు పట్టణంలోనిఏప్రిల్ 13వ తేదీ నాడు బీహార్ రాష్ట్రంలోని చాప్రా పట్టణం నుంచి, రేజంగ్ లా రాజ్ కలశ యాత్ర ప్రారంభమైందని, బీహార్, ఝార?ండ్, పశ్చిమబెంగాల్, యాత్ర కొనసాగిస్తూ నేడు తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట పట్టణంలోకి ప్రవేశించిందని అన్నారు, దేశవ్యాప్తంగా ఈ యాత్ర కొనసాగి నవంబర్ 18వ తేదీ నాడు న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ముగుస్తుందని అన్నారు. గతంలో ఆహిర్ రెజిమెంటు అనే ఒక బెటాలియన్ భారత ప్రభుత్వంలో పని చేస్తుండేదని 1962, నవంబర్ 18 న లడక్ లోని రేజంగ్ లాలో యుద్ధం జరిగినప్పుడు 13వ కుమావాన్ రెజిమెంట్ కు చెందిన 120 మంది ఆహిర్ జవాన్లు వేలాదిమంది చైనా సైనికులను ఎదుర్కొన్నారని కానీ గుండెల నిండా అపరిమితమైన ధైర్యం చివరి గుండు వరకు చివరి శ్వాస వరకు పోరాడరాని ఆ బీకర యుద్ధ పోరాటంలో 114 మంది యాదవ అహిర్ జవాన్లు దేశం కోసం వీరమరణం పొందాలని అన్నారు, ఆనాటి పోరాటంలో మేజర్ శైతాన్ షింగ్ ప్రాతినిథ్యం వహించారని, యాదవ రెజిమెంటల్ బెటాలియన్ లో పనిచేస్తున్న మన అహిర్ 120 మంది జవాన్లు వీరమరణం పొందినందున ఆనాటి కాశ్మీర్లోని లడక్ లో 'అహిర్ ధామ్ అనే స్మారక స్థూపాన్ని వారి త్యాగాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఆనాటి ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. జాట్లకు, రాజపుతులకు వారి పేరుల మీద రెజిమెంట్లు ఉన్నాయి కానీ దేశం కొరకు ప్రాణత్యాగం చేసి వేలాదిమంది వీరమరణం పొందిన యాదవులకు రెజిమెంటల్ లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. భారత సైన్యంలో తిరిగి 'అహిర్ రేజిమెంట్" చేయాలని గత 40 సంవత్సరాలుగా అఖిల భారత యాదవ మహాసభ పోరాడుతూనే ఉందని అన్నారు. దేశం కోసం ఇంత గొప్పగా త్యాగం చేసిన యాదవ సైనికులకు గుర్తింపు లభించిందా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ మరణించారు అక్కడి వీర భూమి నుండి పవిత్రమైన మట్టిని కలశం లోకి తీసుకొని ఈ " రాజ్ కలశ యాత్ర " పేరుతో దేశమంతా పర్యటిస్తుందని అన్నారు. ఈ యాత్ర సమాజానికి దేశభక్తిని నింపడానికి నేటి యువతకు మన వీరుల చరిత్రను చెప్పడానికి మనమంతా ఒకటే అని మన దేశ ఐక్యతను చాటడానికి ఒక నిదర్శనం అని అన్నారు . మనమంతా ముందు భారతీయులమని అందరి గుర్తించుకోవాలని యువతకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల కన్వీనర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు కాంట్రాక్టర్ బాలప్ప యాదవ్, యాదవ సంఘం నాయకులు రఘువీర్ యాదవ్, సత్య యాదవ్, యాదగిరి పటేల్, మన్నె బస్వరాజ యాదవ్, తిరుపతి యాదవ్, సౌట రాములు యాదవ్, గోపాల్ యాదవ్, గీతాంజలి వెంకటయ్య యాదవ్, నర్సింలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు